క్లుప్తంగా

పారిశుద్ధ్య పనుల పరిశీలన



మహబూబాబాద్: మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని 19వార్డుతో పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను పూర్తి కాని మిషన్ భగీరథ పనులకు బుధవారం చైర్మన్ పరిశీలించాడు. చైర్మన్ వెంట శరత్, జగన్ ఉన్నారు.

29న బాస్కెట్ బాల్ ఎంపికలు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 29న బాస్కెట్ బాల్ ఎంపికలు మధ్యాహ్నం 3గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముల్లంగి ప్రతాపరెడ్డి బుధవారం తెలిపాడు. పాల్గొనే క్రీడాకారులు 01-01-2011 తర్వాత పుట్టిన వారై ఉండాలని, ఒరిజినల్ ఆధార్ కార్డ్, జనన ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో పబ్లిక్ స్కూల్ నందు జరిగే రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొంటారన్నారు. పూర్తి వివరాలకు జిల్లా బాస్కెట్ బాల్ కోచ్ వెలిశాల కుమార్‌స్వామిని సంప్రదించాలన్నారు.

'గడపగడపకు కాంగ్రెస్'



బయ్యారం: మండలంలోని కొత్తపేట పంచాయతీలో బుధవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని భద్రాద్రి జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య నిర్వహించారు. కొత్తపేట, గంధంపల్లి గ్రామాల్లో ఇంటింటికి తిరిగి గ్యారంటీ స్కీంల గురించి తెలియజేశాడు. కార్యక్రమంలో వల్లమూడి సురేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గిరిజనుల మద్దతు కేసీఆర్‌కే..

డోర్నకల్: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనులంతా బీఆర్‌ఎస్ పార్టీకే మద్దతు ఇస్తారని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. బుధవారం ఎమ్మెల్యేగా రెడ్యానాయక్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోటిలింగం, మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, నాయకులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

గార్ల: నేడు మండలంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీపీ ఎం.శివాజీచౌహాన్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడారు. సమావేశంలో ఇల్లందు మార్కెట్ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేష్, రైతుబంధు మండల అధ్యక్షుడు రాధాకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు మురళి పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ చేపట్టాలి

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి జిల్లాల ఖమ్మం రివిజన్ పాయింట్ ఆర్సీఓ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని బీఎస్‌యూ రాష్ట్ర కన్వీనర్ మంద శశికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో అంబేడ్కర్ విగ్రహానికి బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, అరవింద్, ప్రవీణ్, సాగర్, కార్తీక్, సాయి పాల్గొన్నారు.

బంగారు పతకం గ్రహీతకు అభినందన



కేయూ క్యాంపస్: చైనాలోని హాంగ్‌జౌ నగరంలో ఈనెల 22నుంచి 28వ తేదీ వరకు నిర్వహించిన ఆసియా పారా క్రీడల్లో కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని వరంగల్ జిల్లా తొర్రూరు పట్టణంలోని సమత డిగ్రీ, పీజీ కళాశాల పూర్వ విద్యార్థిని జీ.వంజి దీప్తి.. మహిళల 400ల మీటర్ల పరుగు పందేన్ని 56.69 సెకన్లలో పూర్తిచేసి రికార్డును సృష్టించింది. టీ20 క్యాటగిరీలో బంగారు పతకం సాధించింది. ఈమేరకు వంజిదీప్తిని కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, అధ్యాపకులు బుధవారం అభినందించారు. 2023వ సంవత్సరంలో ఆ విద్యార్థి డిగ్రీ పూర్తి చేసినట్లు కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ సవితాజ్యోత్స్న తెలిపారు.

యువతకు అన్నిసదుపాయాలు కల్పిస్తాం

● ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



మరిపెడ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ: యువతకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని యువకులు పెద్ద ఎత్తున వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడతూ.. నియోజకవర్గంలో విద్య, వైద్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచినట్లు చెప్పారు. ప్రధానంగా మరిపెడలో రెండు చోట్ల జిమ్ కేంద్రాలు, ఇండోర్ స్టేడియం, రెసిడెన్షియల్ గురుకులాలు, అన్నివర్గాల వారికి విద్యను అందించేందుకు శ్రద్ధ చూపినట్లు పేర్కొన్నాడు. అవుట్ డోర్ స్టేడియం కూడా నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. యువతకు ప్రభుత్వం అందించిన స్పోర్ట్స్ కిట్లను అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, డీఎస్ రవిచంద్ర, మున్సిపల్ చైర్మన్ సింధూర, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వెంకన్న, అంబరీష, కౌన్సిలర్‌లు సుజాత, శ్రీనివాస్, వృశేన్, మక్సూద్, స్రవంతి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను మరిపెడ మండలం వీరారం గ్రామానికి చెందిన నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు బీఫాం వచ్చిన సందర్భంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆయూబ్‌పాషా, తదితరులు ఉన్నారు.

తిరుగులేని శక్తిగా బీఆర్‌ఎస్..

మరిపెడ రూరల్: వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరిస్తుందని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన అడ్వకేట్ వంటికొమ్ము అప్పారెడ్డిని ఎమ్మెల్యే రెడ్యానాయక్ మర్యాదపూర్వకంగా కలిశాడు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్ బీఆర్‌ఎస్ నాయకులు అప్పిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మరిపెడ రూరల్: మండలంలోని గుండెపూడి గ్రామానికి చెందిన వడ్లకొండ ప్రశాంత్ (29) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు మృత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశాడు. మండలంలోని బురికితండా గ్రామ పంచాయతీ పరిధిలోని మంచ్యతండాకు చెందిన బానోతు బిచ్చ (60) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, బిచ్చ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.



మరిపెడ రూరల్: మంచ్యతండాలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

దంతాలపల్లి: మండలం పెద్దముప్పారం గ్రామంలో మృతి చెందిన ధర్మారపు రాములు, మల్లెల ఇద్దమ్మ కుటుంబాలను ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శించాడు. కుమ్మరికుంట్ల గ్రామంలో పురుగుల మందు తాగి మృతిచెందిన రాచకొండ రాములు కుటుంబ సభ్యులను పరామర్శించాడు. ఆయన వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, మల్లారెడ్డి ఉన్నారు.

కేసీఆర్‌తోనే పల్లెల్లో మార్పు

● ఎమ్మెల్యే హరిప్రియ



కొత్తపేటలో ఇస్త్రీ చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ, పక్కన జెడ్పీ చైర్‌పర్సన్ బిందు

బయ్యారం: తెలంగాణ రాక ముందు అంధకారంలో ఉన్నపల్లెల రూపురేఖలు మార్చింది సీఎం కేసీఆర్ అని ఇల్లందు ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థిని హరిప్రియనాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని కాచనపల్లి, నామాలపాడు, కోటగడ్డ, కొత్తపేట, సింగారం, సంతులాల్ పోడు తండాల్లో పర్యటించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పల్లెలు, గూడేలను ప్రత్యేక పంచాయతీలు చేసి పల్లెల్లోనే పరిపాలనా సౌలభ్యం కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు అవకాశవాదులు చెప్పే మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. బీఆర్‌ఎస్‌ను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా అందించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, వైస్ ఎంపీపీ గణేష్, సొసైటీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ, సర్పంచులు మమత, కోటి, ఎంపీటీసీలు ఉపేంద్ర, భద్రయ్య, నాయకులు ఐలయ్య, శ్రీను, మురళి, సత్తిరెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రజలందరినీ కలుపుకొని అభివృద్ధి చేస్తా



మాట్లాడుతున్న బడే నాగజ్యోతి

కొత్తగూడ: కులమతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల కోసం ఉద్యమాలు చేసి ఆత్మత్యాగం చేసిన కుటుంబం నుంచి వచ్చిన దాన్ని, నియోజకవర్గ ప్రజలందరిని కలుపుకుని అభివృద్ధి చేస్తానని ములుగు జెడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండల కేంద్రంలో జరిగిన లంబాడీల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడారు. తండాలను, ఆదివాసీ గూడాలను గ్రామ పంచాయతీలుగా చేసి గిరిజనుల ఆత్మగౌరవం నిలిపిన సీఎం కేసీఆర్‌కు మద్దతుగా తనను గెలిపించాలని కోరారు. పోడు భూములకు రెండు పంటలకు గోదావరి నీళ్లు తీసుకు వస్తానని, ప్రతీ గ్రామం, తండాలను అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. సమ్మేళనంలో మాజీ ఎంపీ సీతారాంనాయక్, గోవింద్‌నాయక్, నాయకులు ధరంసింగ్, దేవ్‌సింగ్, సర్పంచులు రజిత, సుగుణ, రమేష్, బాలకృష్ణ, నెహ్రూ, వీరన్న, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీదే విజయం



ప్రచారం చేస్తున్న హుస్సేన్‌నాయక్

కేసముద్రం: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, మహబూబాబాద్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కేసముద్రంవిలేజ్, కాట్రపల్లి, బోడమంచ్యాతండా, మహముద్‌పట్నం, భవానిగడ్డతండాజీపీల్లో పల్లెపల్లెకు బీజేపీ ఇంటింటికి హుస్సేన్‌నాయక్ ప్రజా ఆశీర్వాదయాత్రను నిర్వహించారు. అనంతరం వివిధ పార్టీల నుంచి బీజేపీలోకి చేరిన 100 కుటుంబాలను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాదిల నర్సింహారెడ్డి, మాధవపెద్ది శివర్ధన్‌రెడ్డి, బెజ్జం సురేష్, ప్రధాన కార్యదర్శి గాంతి వెంకట్‌రెడ్డి, రామడుగు వెంకటాచారి పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



తొర్రూరు రూరల్: పార్టీలో చేరిన నాయకులు

పెద్దవంగర: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన ఎర్ర ఉపేంద్ర అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇన్‌చార్జ్ విజయ్‌పాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

తొర్రూరు రూరల్: మండలంలోని బోజ్యతండాకు చెందిన బీఆర్‌ఎస్ యువత రాజీనామా చేసి సుమారు 50మంది నియోజకవర్గ ఇన్‌చార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



నెల్లికుదురు: ఆర్థికసాయం చేస్తున్న మిత్రులు

నెల్లికుదురు: మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన బాద శ్రావణ్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి మృతుడితో చదువుకున్న పదో తరగతి బ్యాచ్ మిత్రుల బృందం రూ.35వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎడెల్లి మల్లేష్, కాంపాటి బిక్షపతి, మరిపల్లె రమేష్, గుదే రాజు, పోతురాజు నరేష్, అశోక్, హరి, ప్రసాద్, కిషన్, వీరభద్రు, సోమ్లా, అశోక్, ప్రసాద్ పాల్గొన్నారు.

కురవి: సీరోలు మండలం చింతపల్లి గ్రామానికి చెందిన మడ్డి వీరన్న అనే జర్నలిస్టు విధి నిర్వహణలో సీరోలు నుంచి చింతపల్లికి వస్తున్న క్రమంలో బైక్‌పై నుంచి పడి తీవ్రగాయాలయ్యాయి. బుధవారం సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్.శ్రీనివాస్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించాడు. రూ.5వేల ఆర్థికసాయం అందచేశాడు. ఆయనతోపాటు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్ల శ్రీహరి, జిల్లా నాయకులు బేతమల్ల సహదేవ్, పూర్ణచందర్‌రావు, ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌నాయక్ ఉన్నారు.

కురవి: మండలంలోని బలపాల గ్రామంలో చేపల చంద్రయ్య బుధవారం అకాలంగా మృతి చెందాడు. దీంతో గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నామా సైదులు రూ.2వేలు, పిట్టల ఉపేందర్ రూ.వెయ్యి బాధిత కుటుంబానికి అందజేశారు.

మహాసభలను జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: నవంబర్ 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు పాట్నాలో జరిగే భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బీకేఎంయూ) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న బుధవారం పిలుపునిచ్చారు. ఈసందర్భంగా చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ.. ఉపాధిహామీ పని దినాలను పెంచి రోజుకు కూలీ రూ.600 చెల్లించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కూలీలకు పింఛన్ మంజూరు చేయాలన్నారు. బిహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరగనున్న మహాసభల్లో భవిష్యత్ కార్యచరణ రూపొందించిన వ్యవసాయ కార్మికులను చైతన్య పర్చి పోరాటాలకు సిద్ధమవుతామని వెల్లడించారు.

రోడ్డు పక్కన పొంచి ఉన్న ప్రమాదం



ప్రమాదకరంగా ఉన్న బావి రక్షణ గోడ

కురవి: మండల కేంద్రం శివారులో ఖమ్మం జాతీయ రహదారి పక్కన వ్యవసాయ బావి కుంగిపోయి ప్రమాదం పొంచి ఉంది. రెండు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు కుంగిపోయింది. దీంతో దానికి రక్షణగా నిర్మించిన గోడ సైతం బావిలోకి వంగింది. రహదారిపై మహబూబాబాద్ నుంచి కురవి మీదుగా ఖమ్మంకు రాకపోకలు నిత్యం జరుగుతుంటాయి. ప్రమాదం జరిగిన తర్వాత బాగుచేస్తారా? అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు స్పందించి వ్యవసాయ బావిని పూడ్చి వేయాలని, అప్పటి వరకు కుంగిన ప్రదేశంలో తగిన ఏర్పాట్లు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్రకమిటీ నాయకుడు మాలోత్ కిషన్‌నాయక్ డిమాండ్ చేస్తున్నాడు.

ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తే చర్యలు

తొర్రూరు రూరల్: ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జగదీష్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని చీకటాయాపాలెం గ్రామంలో బీఆర్‌ఎస్ ప్రచార రథాన్ని కొంత మంది యువకులు మద్యం మత్తులో అడ్డుకొని, డ్రైవర్‌తో గొడవకు దిగారు. ప్రచారం రథం డ్రైవర్ ఫిర్యాదు మేరకు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నాడు.

వైభవంగా దుర్గామాత నిమజ్జనం



కురవి: దుర్గాదేవి విగ్రహం ఊరేగింపు..



డోర్నకల్‌లో నిమజ్జన వేడుకలు



మహబూబాబాద్ రూరల్: మహేశ్వరి భవన్ దుర్గాదేవి ఊరేగింపు..



చిన్నగూడూరు: మండల కేంద్రంలో...



గార్లలో..



కేసముద్రం: దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న హుస్సేన్



గూడూరులో దుర్గాదేవి విగ్రహం ఊరేగింపు



మహబూబాబాద్ రూరల్: నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

మహబూబాబాద్ రూరల్: దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో పూజలందుకున్న దుర్గాదేవి అమ్మవార్ల ఉత్సవమూర్తుల నిమజ్జన కార్యక్రమాలు బుధవారం రాత్రి వైభవంగా జరిగాయి. దుర్గామాతలను కొలువుదీర్చిన భక్తులు పది రోజులపాటు ప్రత్యేక పూజలు, అలంకరణలు, యజ్ఞాలు, అన్నదానాలు జరిపి అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో ప్రత్యేక బ్యాండ్ వాయిద్యాలు, నృత్యాల మధ్య జిల్లా కేంద్రంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్ర శివారులోని మున్నేరువాగులో నిమజ్జనం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. 11వ వార్డు హస్తినాపురం కాలనీవాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను శోభాయాత్ర ద్వారా బుధవారం రాత్రి వైభవంగా నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో శేఖర్, వెంకటేశ్వర్లు, అజ్మీర బద్రి, కుసుమ, దుగ్గి రవి, నరేష్ స్వామి పాల్గొన్నారు.

డోర్నకల్: డోర్నకల్‌తో పాటు పలు గ్రామాల్లో దుర్గామాత నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి.

గార్ల: గార్లలోని ఏవీఆర్ ఫంక్షన్ హాలు ఎదుట ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహంను గార్ల పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించి, స్థానిక పాకాల ఏటిలో నిమజ్జనం చేశారు.

కురవి: మండల కేంద్రంలో బుధవారం ఘనంగా దుర్గాదేవి శోభాయాత్రను నిర్వహించారు. అనంతరం పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఎస్సై గోపి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

చిన్నగూడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో దుర్గాదేవి విగ్రహ నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు.

గూడూరు: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక షిర్డీసాయిబాబా ఆలయంలో కొలువుదీరిన దుర్గాదేవిని సమీప పాకాలవాగులో నిమజ్జనం చేశారు. అదేవిధంగా దుర్గా బేకరి ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారు కూడా నిమజ్జనోత్సవంతో ఊరేగింపుగా వెళ్లారు.

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన హుస్సేన్ ముస్లిం యువకుడు స్థానిక శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయం పక్కన దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి, నవరాత్రులు పూజలు జరిపించి మతసామరస్యాన్ని చాటాడు. బుధవారం గ్రామంలో దుర్గాదేవి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి, చెరువులో నిమజ్జనం చేశారు.

సంక్షిప్త సమాచారం

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని నిజాం చెరువు నీటిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని టౌన్ సీఐ వై.సతీష్ బుధవారం తెలిపారు. మృతుడి వయసు సుమారు 40నుంచి 45 సంవత్సరాలు ఉండవచ్చని, మృతదేహాన్ని మానుకోట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించి శవపరీక్ష గదిలో భద్రపరిచారన్నారు. ఎవరైనా గుర్తుపడితే సెల్ నంబర్ 87126 56930, 87126 56934 సమాచారం ఇవ్వాలని కోరారు.

బైండోవర్

డోర్నకల్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు కేసులు నమోదైన వారు, అక్రమ వ్యాపారాలు చేసేవారు, నేర చరిత్ర కలిగిన వారిపై పోలీసులు దృష్టి సారిస్తున్నారు. బుధవారం డోర్నకల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని 15మంది బెల్టు షాపు నిర్వాహకులతోపాటు వివిధ పార్టీలకు చెందిన 15మంది నాయకులను పోలీసులు తహసీల్దార్ నాగభవాని ఎదుట బైండోవర్ చేశారు.

పంటపొలాలకు నీళ్లు వదలాలి



గార్ల: గార్ల పెద్దచెరువు మైసు తూము కాల్వ ద్వారా గార్ల ఊరుమీది పంట పొలాలకు నీరు వదలాలని కోరుతూ ఆయకట్టు రైతులు బుధవారం ఇరిగేషన్ ఏఈ వంశీకి వినతిపత్రం అందజేశారు. ఎండలకు గార్ల పెద్దచెరువు సంగళ్ల కాల్వ ద్వార మరో వారంరోజులు మాత్రమే నీళ్లు వస్తాయని, దీంతో ఊరుమీది పంటపొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు.

పేకాట స్థావరాలపై దాడి

కురవి: సీరోలు పోలీస్‌స్టేషన్ పరిధిలోని నల్లెల్ల శివారు కాటమయ్య మర్రి చెట్టు దగ్గర పేకాట శిబిరంపై దాడి చేసినట్లు ఎస్సై రమాదేవి బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన కాసుల శ్రీనివాస్, దూసపాటి వీరన్న అనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరేష్, మునీందర్, సైదులు అనే వ్యక్తులు పరారీ అయ్యారని వివరించారు. రూ.2వేల నగదు స్వాధీనం చేసుకుని ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఒకరి అరెస్టు

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌కి చెందిన ఓ మహిళలను ఇటీవల వేధింపులకు గురిచేసిన కేసముద్రం స్టేషన్‌కి చెందిన హరీశ్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

కేసు నమోదు

గార్ల: బుద్దారంతండాకు చెందిన బిక్కు కాపుసారా విక్రయిస్తుండగా దాడిచేసి 10లీటర్ల కాపుసారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న బుధవారం తెలిపాడు.

మాజీ ఎమ్మెల్యే ఓంకార్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

కేసముద్రం: మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే సెంటర్‌లో ఎంసీపీఐ(యూ) పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. ఓంకార్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జాటోత్ బిచ్చానాయక్, మల్లయ్య, వీరస్వామి, రాజు, అశోక్, శ్రీను, సృజన పాల్గొన్నారు.